అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 09 జూలై 2023 పేజీలు : 04




# రైతు సంక్షేమమే వైసీపీ విధానం

- రానున్నది కురుక్షేత్ర యుద్ధమే..మీరే సైనికుల్లా.. నిలబడాలి
- ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా ఆర్‌బికెలను తీర్చి దిద్దబోతున్నాం..
- రైతుల సంక్షేమమే వైసీపీ లక్ష్యం
- బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తాం..
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త**

రానున్నది మహాకురుక్షేత్ర సంగ్రామం అని మీ బిడ్డమీకు మేలు చేసిఉంటే సైనికుల్లా మీరే అండగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో నిర్వహించిన వైఎస్ఆర్ రైతు దినోత్సవంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం పాల్గొన్నారు. తొలుత వేదికపై దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులందరికీ మేలు చేయాలన్నదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిఉంటారన్నారు. నాన్న గుర్తుకు వస్తే రైతులు గుర్తుకు వస్తారని, ఉచిత విద్యుత్ గుర్తుకు వస్తుందని, జలయజ్ఞం గుర్తుకు వస్తుందని, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇళ్ల నిర్మాణాలు వంటి ప్రతి పథకంలోనూ మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. దివంగతనేత వైఎస్ఆర్ భౌతికంగా లేకున్నప్పటికీ ఆయన కొనసాగించిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజలు మర్చిపోరని, మహానేత జ్ఞాపకార్థమై నేడు అనేక పథకాలకు వైఎస్ఆర్ పేరును పెడుతున్నామన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ఏ సీజన్‌లో నష్టపోయిన పంటలకు ఆ సీజన్‌లోనే భీమా పరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గత ఏడాది నష్టపోయిన పంటకు నేడు రూ.1117 కోట్లు భీమా పరిహారాన్ని 10.2 లక్షల మంది రైతులకు అందించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా గత నాలుగేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మీ బిడ్డ రూ.7802 కోట్లు రైతు సంక్షేమానికి భీమాను అందిస్తే.. చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాలనలో రూ.3,411 కోట్లు మాత్రమే భీమా చెల్లించారని పేర్కొన్నారు. అయితే గతంలో రాష్ట్రమంతా కరువు జిల్లాలు ఉండేవని, నాడు పంట నష్ట పరిహారం కూడా అధికరంగా ఉండేదని, అరకొరగానే రైతులకు పరిహారం అందించేవారని విమర్శించారు. నేడు నాలుగేళ్ల మిగతా 2 లో



రైతులకు ప్రజా చెక్కును అందజేస్తున్న సీఎం జగన్



బహిరంగ సభకు హాజరైన జన సమూహం

# రైతును రారాజుగా చేయడమే ముఖ్యమంత్రి జగనన్న ఆశయం - మంత్రి ఉషాశ్రీచరణ్

- డిబీటి ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ది
- భైరవానితిప్ప ప్రాజెక్టు భూసేకరణకు 208 కోట్ల నిధులు



సభలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

**కళ్యాణదుర్గం జూలై 08 ప్రభాతవార్త,**

దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేకర్‌రెడ్డి జయంతి సదర్భంగా జూలై 08 రైతుదినోత్సవంగా ప్రకటించి రైతులు ఖరీఫ్‌లో వేసిన పంటలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించి వైయస్అర్ ఉచిత పంటల భీమా పథకంద్వారా ప్రతి సంవంత్సరం ఖరీఫ్‌కు మందే గత సంతవసరం పంటనష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ అందించే కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన బారీ భహిరంగ సభలో పాల్గోనడాకి వచ్చిన ముఖ్యమంత్రి మిగతా 2 లో

# సత్యసాయి విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం



4 లో

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు,ఎంఎల్ఎ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

# గృహనిర్బంధంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి

- ఎమ్మెల్యే తోటవద్దకు వెళతానని పట్టు
- ముందస్తుగా జేసీ గృహనిర్బంధం



2 లో

పోలీసుల గృహనిర్బంధంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన నేతలు

- సీఎంకు ఆత్మీయ సత్కారం చేసిన నేతలు, అధికారులు
- ఉత్సాహంగా సాగిన సీఎం జగన్ పర్యటన - కిక్కిరిసిన కళ్యాణదుర్గం

**అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గం విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో కళ్యాణదుర్గం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి


మిగతా 4 లో



సీఎంకు జ్ఞాపికను అందిస్తున్న జిల్లా కలెక్టర్,జెసి

# నేడు వైసిపి నూతన ఇన్‌చార్జ్ దీపికవేణు రాక

## -ఘనస్వాగతానికి భారీ ఏర్పాట్లు



ముఖ్యమంత్రితో దీపికవేణు

**హిందూపురం, జూలై 8 ప్రభాతవార్త**

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన సమన్వయకర్త టిఎన్ దీపికవేణు ఆదివారం హిందూపురానికి రానున్నారు. దీంతో రాష్ట్ర సరిహద్దు తూముకుంట వద్ద నుండి ఆమెకు ఘనస్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం టౌన్, మండలం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం తూముకుంట వద్దకు చేరుకోవాలని వైసిపి ఇన్‌చార్జ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. ఉదయం 10 గంటల నుండి భారీ బైకుర్యాలీ ప్రారంభమై సంతేబిదనూరు, కిరికెరగేట్, బసవనపల్లి, సూగూరు ప్రాంతాల మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగనుంది. పరిగి బస్టాండ్‌లోని వైఎస్ఆర్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించనున్నారు.






03ATP08_03ATP08.qxd 08-07-2023 PM 11:44 Page 1



# విద్యతోనే పేదల జీవితాల్లో వెలుగులు
## - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

విద్యతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం అమెరికాలోని డల్లాస్‌లో దివంగత ముఖ్యమంత్రి, డా.వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నీట్ అండ్ గ్రీట్కి వైఎస్ఆర్ సిపి అభిమానులు పాల్గొన్నారు. యుఎస్ఆర్‌సిపి యుఎస్‌ఎ ఎన్ఆర్ఐలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను వైఎస్ఆర్‌సిపిలో జగనన్న వద్ద పని చేస్తుండటం చాలా గర్వంగా ఉందని వైఎస్ఆర్ చనిపోయి చాలా సంవత్సరాలు అవుతున్నా ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు అమెరికాలాంటి దేశాల్లో సైతం జూన్ 29వ తేది నాటా సభలు మొదలు పెట్టినప్పటి నుంచి ఈ రోజు వరకు ఏదో ఒక సిటీలో వైఎస్ ఆర్ జయంతి జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్, జల యజ్ఞం లాంటి పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టి పేద వాళ్ల కష్టాలు తీర్చడం కోసం వైఎస్ఆర్ కృషి చేశాడన్నారు. తండ్రి ప్రవేశ పెట్టిన పథకాలను మెరుగు పరుస్తూ పేద వారి కష్టాలను తీర్చుతూ, వారి బ్రతుకులను మార్చడానికి మరిన్ని రెట్టింపు సంక్షేమాలను రాష్ట్ర ముఖ్య మంత్రి అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, పిల్లలల భవిష్యత్తు భాగుండాలన్నా రాబో యే ఎన్నికల్లో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి 175 సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

# దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతికి ఘన నివాళి - వైఎస్ఆర్ టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి కీ.శే .డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీఎఫ్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబులపతి, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ఆర్.సురేష్‌కుమార్, పిజెవి. భాస్కర్‌రెడ్డి, యన్.అల్తాఫ్ హుస్సేన్, నాగరాజు తదితరులు అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలోని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబులపతి మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయులకు విద్యా రంగానికి పక్షపాతిగా అనేక ప్రయోజనాలు చేకూర్చారు. అందుకు ఆయన ఆశయాల సాధన కోసం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వారి సూచనలు సలహాలతో 2011లో స్థాపించడం జరిగిందన్నారు.



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

# పార్వతమ్మను పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు శ్రీనివాసులు భార్య పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ జిల్లాకేంద్రంలోని పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ శనివారం ఆసుపత్రికి వెళ్లి పార్వతమ్మను పరామర్శించారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని తామంతా అండగా ఉంటామన్నారు. ఆమె వెంట టీడీపీ నేతలు పెరవలి చిదానందనాయుడు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ చితంబరదొర, గుర్రం లక్ష్మీనారాయణ, రాచేపల్లి జయరామ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



పార్వతమ్మ పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

# మాకు పాత పెన్షన్ విధానం మాత్రమే వర్తింప చేయాలి
## - ఇచ్చిన మాట నిలబెట్టుకోండి - ఎపిసిపిఎస్ఇఎ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

పాదయాత్ర సందర్భంగా మాట ఇచ్చినట్లు బేషరతుగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సిపిఎస్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. అనంతపురంలోని నెహ్రూ మున్సిపాల్ స్కూల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ రద్దు కోసం తలపెట్టిన ప్రతిఘటన ధర్నాకిమద్దతుగా జరిగిన సమావేశంలో తమకు పాతపెన్షన్ మాత్రమే ఆమోదయోగ్యం పాతపె న్షన్ మినహా మరే ఇతర పెన్షన్ విధానం మాకు వద్దని ఉద్యోగులు ముక్తక ంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపియస్ సంఘ బాధ్యులు తలమర్ల ప్రభాకర్, రామన్న, భాగ్యరాజ్, వెంకటేషులు, ప్రేమనా థ్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మద్దతుగా ఎపిటిఎఫ్ నాయ కులు కులశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు నాగేంద్ర, గోవిందరాజులు, ఫోర్టో రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ఎన్టిఏ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు హాజరై మద్దతు తెలిపారు.



ముక్తకంఠంతో నినదిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, వైకాపా రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి. నారాయణ, ఎంపిపి యోగేశ్వరి ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు భాస్కర్‌రెడ్డి, గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నరసయ్య, చెన్నకేశవులు, రవికుమార్‌నాయక్, డా.శివశంకర్‌రెడ్డి, గురుగుంట్ల సర్పంచు వెంకటరాముడు, ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నేతలు

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు
## - విద్యార్థి సంఘాల నాయకులు పుల్లలరేవు మంజునాథ్

రాప్తాడు, జులై 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రాప్తాడు పోలీస్ వారు విద్యార్థి సంఘాల నాయకులు మంజునాథ్‌ని ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఎన్నో రకాలహామీ ఇవ్వడం జరిగినదని, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, నేటికీ కూడా భర్తీ చేయకుండా కేవలం కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న విద్య దీవెన, వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అన్నారు.



ముందస్తు నోటీసులు ఇస్తున్న పోలీసులు

# సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శనివారం పుట్ట పర్తి విమానాశ్రమం లో వైసీపీ మండల నాయకులు తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి కలిసి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా వారు కాసేపు ముచ్చటించారు.



సీఎంకు పూల బొకేను అందిస్తున్న వంశీ గోకుల్ రెడ్డి

# రైతాంగ సమస్యలను పరిష్కరించమంటే అరెస్టులా..

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

ఛలో రైతు పోరు కార్యక్రమంలో భాగంగా శనివారం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కళ్యాణదురానికి వెళ్తుంటే ఎపి రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్, రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, కార్మిక మండల కార్యదర్శి నేసే మధును పోలీసులు శనివారం వారి ఇంటి వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తుంటే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన దృష్టి కి తీసుకెళ్తుంటే తమను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, భీమా సమస్యలను, తాగునీటి ప్రాజెక్టులపైన మొత్తం అన్ని విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని, పోలీసులుకూడా సహకరించాలని కోరారు. అయినా పోలీసులు వారిని అరెస్టు చేసి గృహ నిర్బంధంలో ఉంచారు.



సీపీఐ నేతలను అరెస్టు చేసిన దృశ్యం

# ఆహార భద్రత నియమాలు పాటించాలి
## - ఆహార భద్రత అధికారి కళ్యాణ్ చక్రవర్తి

అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త

నగరంలో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, ఇతరాత్ర ఆ హార పదార్థాలు విక్రయించే వ్యాపారులు ఆహార భద్రతా నియమాలను తప్పని సరిగా పాటిం చాలని, ఆహార భద్రత అధికారి కళ్యాణ్‌చక్రవర్తి స్పష్టం చేశారు. నగరంలోని అలెగ్జాండర్ హోటల్‌లో శుక్రవారం ఆహార పదార్థాల తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాణాల గురించి వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆహార భద్రత అధికారి కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ.. హోటల్లలో ఆహార పదార్థాల రుచి కోసం టెస్టీ సాల్ట్, రంగులను వినియోగించడాన్ని పూర్తిగా నిషేదించాలన్నారు. గడువు తీరిన ఆహార పదార్థాలను, నిల్వ ఉంచిన ఆహార వంటకాలను పదే పదే వంటనూనెలను వాడకాన్ని నివారించాలన్నారు. ఆహార పదార్థాలు విక్రయించే వారందరూ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ సూపర్‌వైజర్ సర్టిఫికెట్లు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తస్లీమా, కేంద్ర ప్రభుత్వ బృందం శిక్షకురాలు యశోధ దేవి, కెవిజివిఎం ప్రతినిధులు సింధు, మోహ న్‌బాబు, జిల్లా ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు బాబయ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫుడ్ ఇన్స్‌పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

# బిసి హాస్టల్‌లో ఆర్ఓ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

నగరంలో హౌసింగ్ బోర్డులో ఉన్న నార్పల బిసి కళాశాల బాలి కల వసతి గృహంలో శనివారం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమా నికి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ సుభా షిని ముఖ్య అతిథిగా హాజరై వాటర్‌ప్లాం ట్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభయ ఫౌండేషన్ ఫౌండర్ సుంకు బాలచందర్ విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్‌ను వితరణగా అందజేశారని, పెనుకొండకు చెంది న సాహితీ గగన్ మహల్ ట్రస్టు అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి ద్వారా ఎన్నో వసతి గృహాలకు, సంస్థలకు శుద్దజల నీటి ప్లాంట్‌ను అందజేస్తూ సమాజ సేవరకు అంకితం అవుతున్నారన్నారు. అందులో భాగంగా ఈ హాస్టల్‌లో కూడా ఏర్పాటు చేసిన నీటి ప్లాంట్ విలువ రూ.1,23,900 అన్నారు. బాలచందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతిప్రసాద్, జిల్లా కోశాధికారి కంబయ్య, వార్డెన్లు సుజాత, రాజేశ్వరి, ఉష, శిరీష, ఈరన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# సీఎం వస్తున్నారని భయపడి నిర్బంధించారు
## - అరెస్టులకు అదరం బెదరం : సాకే హరి





ముందస్తు అరెస్టులు చేస్తున్న పోలీసులు

రాప్తాడు, జులై 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వస్తున్నారంటే ప్రజల్లో ఆనందం రేకెత్తాలి కానీ పాలకులు, అధికారులు భయపడి పోతూ నిర్బంధించడం సిగ్గు చేటని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండి పడ్డారు. శనివారం కళ్యాణదుర్గంకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్న సందర్భంగా అడ్డుపడతారని భావించి తెల్లవారుజామున రాప్తాడు సమీపంలోని మైనార్టీ కాలనీ తన నివాసంలో సాకే హరిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ.. ప్రజా పాలన లోపాలయిష్టంగా తయారైనందుకు ప్రశ్నిస్తున్నారని ప్రజా, కుల సంఘాల నాయకులను లొంగదీసుకోవాలని చూస్తున్నారన్నారు. నాలుగేళ్ల కాలంలో ఉద్యమాలను అణచివేసే ధోరణిలో ప్రభుత్వం పోలీసులు కుమ్మక్కైయ్యారని వాపోయారు. అరెస్టు అయిన వారిలో జేఏసినాయకులు రేకులకుంట రామాంజినేయులు, రామకృష్ణ, ప్రతాప్ ఉన్నారు.

# మున్సిపల్ యూనియన్ నాయకుల అక్రమ అరెస్టులను అరికట్టాలి
## - బికెఎస్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలియజేసిన మున్సిపల్ కార్మికులు

అనంతపురం, జులై 8 ప్రభాతవార్త

మున్సిపల్ యూనియన్ నాయకత్వం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం అనే సందర్భంలో పోలీసులు అత్యుత్సాహంతో మున్సిపల్ యూ నియన్ నాయకత్వాన్ని అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. అందుకు నిరసనగా బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్ ఎదుట మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మ ఉన్సిపల్ యూని యన్ నగర అధ్యక్ష, కార్యదర్శిలు బండారు ఎరిస్వామి, సాకే తిరుమలేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మి నరసమ్మ, ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, శేషేంద్రకుమార్, నాలుగవ సర్కిల్ కార్మికులందరితోపాటు నారాయణ,రవి, అంపన్న ముత్యాలమ్మ గంగా లక్ష్మి, కుమార్, రేణుక, నాగేంద్ర, కుళ్లాయప్ప, అరుణమ్మ తదితరలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

# ఘనంగా టిడిపి వాణిజ్య అధికార ప్రతినిధికూచి హరిపుట్టిన రోజు వేడుకలు

అనంతపురం అర్బన్, జులై 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికారప్రతినిధి కూచిహరి జన్మదిన వేడుకలు తేదేపా అర్బన్‌కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కూచి హరి కేక్ కట్ చేశారు. మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్ చౌదరి పుట్టినరోజు వేడుకలకు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల పుట్టిన రజు శుభాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిపూటి రమణ, సుధాకర్‌యాదవ్, చంటి, బోయపాటి బాలప్ప, గోపాల్‌గౌడ్, వెంకటేష్, బంగినాగ, ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.



పుట్టిన రోజు వేడుకకు హాజరైన మాజీ అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# జనసేన జయబేరిని విజయవంతం చేయండి
## - జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

అనంతపురం అర్బన్, జులై 8 ప్రభాతవార్త

ఆదివారం అనంతపురం ప్రజల సమస్యలు తెలుసకోవడానికి, సమస్యల పరిష్కార దిశగా కృషి చేడానికి అనంతపురం అభివృద్ధి ధ్యేయంగా జనసేన జయభేరి అనే కార్యక్రమాన్ని అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ నిర్వహిస్తున్నారు. నగరంలోని పాతూరు తాడిపత్రి బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఉదయం 8:30 గంటలకు పూజలు నిర్వహించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కావున జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అనంతపునరం ప్రజానీకం అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య తెలియజేశారు.



అంకె ఈశ్వరయ్య

# సబ్సిడి రుణాలతో అభివృద్ధి సాధ్యం
## - బంగారు బాబును సన్మానించిన భాస్కర్‌బాబు

అనంతపురం కల్చరల్, జులై 8 ప్రభాతవార్త

సబ్సిడి రుణాలతో అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి ఆర్టిజన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ బంగారు బాబు పేర్కొన్నారు. హస్తకళాకారులకు కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడి రుణాలపై శనివారం నగరంలోని పాతవూరు వీరబ్రహేంద్ర స్వామి దేవాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత బ్రహ్మం గారని దర్శించుకున్నారు. అనంతరం కుల పెద్దలు న్యాయవాది గురుప్ర సాద్, ఎస్ఆర్ నాగభూషణం, రంగాచారి ఆధ్వర్యంలో చేతి వృత్తి చేసుకునే కార్మికులకు ఆర్టిజన్ కార్డుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ బంగారు బాబు మాట్లాడుతూ.. చేతివృత్తిదారులందరూ ఆర్టిజన్ కార్డులు తీసుకోవాలన్నారు. ఈ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ముద్ర, పీఎంఈజీపి తదితర రుణాలను సులభంగా పొందవచ్చాన్నారు. తమ వృత్తి రంగంలో అవసరమైన పనిము ట్లు, యం త్రాల కోసం వీటిని వినియోగించుకోవాలన్నారు. తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. గ్రూపుగా ఏర్పడితే క్లస్టర్ రుణాలు పొందవచ్చని, ఇందులో 90 శాతం సబ్సిడి ఉంటుందన్నారు. ఆర్టిజన్‌కార్డులు ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వకర్మ పంచవృత్తుల సంక్షేమ సంఘం కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు, బంగారు బాబును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విబి భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి రుణాలను చేతివృత్తి దారులైన కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు స్వర్ణకారులు, కార్పెంటర్లు, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

# రైతుల రాజ్యమే వైఎస్ఆర్ ప్రభుత్వం
## - మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల రూరల్, జులై 8 ప్రభాతవార్త

రైతుల రాజ్యమే వైఎస్ఆర్ ప్రభుత్వమని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నార్పల సత్యనారా యణరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను నార్పల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శివకలజ్యోతి ఆవరణలో వున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన పథకాలు మరువలేనివన్నారు. చిరస్థాయిగా పేద ప్రజలకు ఆ పథకాలు అందుతున్నాయన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాజన్న రైతుల కోసం ఒక్క అడుగు ముందుకు వేస్తే అదే మార్గాన్ని ఎంచుకుని జగనన్న వంద అడుగులు ముందుకు వేస్తున్నారని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుసగాని నాగేశ్వర రావు, సర్పంచు మన్నిల సుప్రియ, ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు, దుర్గం సర్పంచు రామాంజినేయులు, బాలనాగి బాలకృష్ణ, మన్నిల శివయ్య, భాస్కర్‌రెడ్డి, బారిక నరసింహ, మల్లికార్జున, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ తిని పిస్తున్న సత్యనారాయణ రెడ్డి

# ఈనెల 10, 11న కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల నిరసన కార్యక్రమాలు - అంగన్‌వాడీల ఐద్వా సంపూర్ణ మద్దతు

అనంతపురం అర్బన్, జులై 8 ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 10, 11న ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమానికి ఐద్వా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి పేర్కొన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలని, వేతనాలు పెంపుదల చేయాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీల్లో కలెక్టరేట్‌ఎదుట నిరసన తెలియజేస్తామన్నారు.

# తలనీలాల ఆదాయం నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కేటాయించాలి - సీఎంను కోరిన యల్లనూరు ప్రసాద్

అనంతపురం కల్చరల్, జులై 8 ప్రభాతవార్త

దేవాలయాల్లో కళ్యాణకట్టల ద్వారా వచ్చే తలనీలాలు వేలం వేయకుండా విగ్గులు తయారు చేసే పరిశ్రమలు నెలకొల్పి వాటి తయారీలో నాయీబ్రాహ్మణులకు శిక్షణ ఇప్పించి సహకార సంఘాలకు నిర్వహణ బాధయతలు అప్పగించి, తద్వారా వచ్చే ఆదాయాన్ని నాయీబ్రాహ్మణుల అభివృద్ధికే కేటాయించాలని జిల్లా నాయీబ్రాహ్మణసంక్షేమ సంఘం అధ్యక్షులు యల్లనూరు ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం కళ్యాణదుర్గం విచ్చేసిన ముఖ్యమంత్రిని జిల్లా నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా యల్లనూరు ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి జిల్లా కేంద్రంలోనూ సంగీత పాఠశాల, హాస్టల్ నిర్మించిసంగీత ఉపాధ్యాయులతో వాయిద్య కళను భావితరాలకు అందించాలన్నారు. కుల వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న తమకు కార్పోరేట్ వ్యవస్థ వచ్చి ఉపాధి కోల్పోయి వలసలు వెళ్తున్నామని, వాటిని నిర్మూలించేందుకు తమకు పేటెంట్ హక్కుకల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. అదే విధంగా నాయీబ్రాహ్మణులపై జరుగుతున్న దౌర్జన్యాలను, దాడులను అరికట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు. తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. సీఎంను కలిసిన వారిలో నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ఉన్నారు.

# హామీలు మరచి రైతుల నోట్లో మట్టి కొడుతున్న సీఎం జగన్
## - రైతుపోరు యాత్రతో సిపిఐ రైతు సంఘం నాయకుల ఆందోళన..- ముఖ్యమంత్రి సభాస్థలికి వెళ్లేందుకు పయత్నించిన సీపీఐ శ్రేణులు - సిపిఐ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసిన పోలీసులు - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్





అరెస్టులు చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో

తుంగభద్ర కాలువను ఆధునికరిస్తానని, హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి దానికి అనుగుణంగా మరో సమాంతర కాలువ నిర్మాణం చేపట్టి హంద్రీనీవా నుంచి జీడిపల్లి వరకు 10 వేల క్యూ సెక్కుల నీటిని పారిస్థానని నమ్మబలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు రైతుల నోట్లో మట్టి కొడుతున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రైతు దినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గం పంటల భీమా సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు అనంతపురం జిల్లా పరిధిలోని కళ్యాణదుర్గం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డికి సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జునతో పాటు ఆ పార్టీ రైతు సంఘం, అనుబంధ సంఘాల నాయకులు జిల్లా నీటి అవసరాలపై వివరించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. కళ్యాణదుర్గం సభాస్థలానికి సీఎం కాన్వాయర్ చేరుకునే సమయంలో సీపీఐ శ్రేణులు టిసర్కిల్ వద్ద ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు అడ్డుకుని సీపీఐ రైతు, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ సభకు రెండు రోజులముందే సిపిఐ శ్రేణులు రైతు పోరు యాత్రకు జిల్లా వ్యాప్తంగా రైతులందరూ తరలి రావాలని పిలుపునివ్వడంతో జిల్లా పోలీసు యంత్రంగం అప్రమత్తమైంది. దీంతో శుక్రవారం రాత్రి నుంచే పోలీసులు సిపిఐ నాయకుల ఇళ్ల వద్దకు చేరుకునిమ ఉందస్తు అరెస్టులు, గృహ నిర్బందాలు చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు, త్రాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పి మాట తప్పి మడమ తిపా ్పడని విమర్శించారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా రైతులు, ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం
## - దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో శనివారం గుండెపోటుతో మృతి చెందిన మల్లయ్య మృతదేహాన్ని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లయ్య హార్ట్‌ఎటాక్‌తో మరణించడం పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించి, భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపినేతలు సి.వెంకటేష్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, కాయల సురేష్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, మహ్మద్‌గౌస్, ముంతా వెంకటేష్, శివ, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

# చెరగని జ్ఞాపకం పెద్దాయన వైఎస్ఆర్
## - ఘనంగా వైఎస్ఆర్ జయంతోత్సవం

పామిడి, జులై 08 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలు చేస్తూ నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన చెరగని జ్ఞాపకం పెద్దాయన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అంటూ వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. రైతు దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆపార్టీ శ్రేణులు పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పిస్తూ కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కరువు జిల్లా అనంతపురంను సస్య శ్యామలం చేసేందుకు అహర్నిశలు శ్రమించారని తెలిపారు. ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్, స ంక్షేమ పథకాలను అమలు చేసిన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతుడని అన్నారు. వైఎస్ఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలైన పథకాలు ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపినట్లైందని ప్రస్తుత నేపద్యంలో రాష్ట్రంలో రాజన్న రాజ్యం నడుస్తోందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి పాటుపడుతూ తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించుకున్నారని తద్వార ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలియజేశారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రజలంతా ఆయనకు అండగా నిలువాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు జోజోడే కుమార్, పి.కొండాపురం సునీల్‌రెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, పార్వతీశ్వ ర్‌రెడ్డి, బిబిఎస్ ఆసిఫ్, కుమ్మెత లక్ష్మి, పి.కొత్తపల్లి అనీల్‌కుమార్‌రెడ్డి, మున గల రంగనాయకులు, కాళాపురం నారప్ప, సుధర్శన్‌రెడ్డి, వెంకటరాముడు, జమ్మన్న, ధనుంజయ, నరశింహ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహం ముందు సంబరాలు జరుపుకుంటున్న వైసీపీ నాయకులు.

# కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో దివంగత ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 8,ప్రభాతవార్త: జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి అధ్యక్షతన దివంగత నేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్,పార్టీ శ్రేణులు పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజ నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం,రాష్ట్రం,దేశం అభివృద్ధి కోసం రాజశేఖర్‌రెడ్డి గారు ఎంతో కృషి చేశారు.రాహుల్ గాందీ గారిని దేశ ప్రధాని చేయాలనే ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీకి పని చేశారు. వైయ్సర్ గారి ఆత్మకు శంతి చేకూర్చాలని ఆభగవంతున్ని కోరడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఎస్.దాదా గాంది, జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు .రవికృప రామానాయుడు,ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్‌చరన్ యాదవ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఫైజుల,సేవాదల నాయకులు నజీర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల అంజనేయులు,నగర మైనార్టీ అధ్యక్షులు చర్మాస్ వలి,జిల్లా కాంగెస్ నాయకులు ఎం.ఎం.డి.ఇమామ్,జిల్లా సెక్రటరీ అబ్బాస్,గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,రాప్తాడు నాయకులు బోగినెపల్లి గోవింద్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని వైయ్సర్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగినది.రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకె శైలజనాథ్ గుజరాత్ హైకోర్టులో మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ రివ్యూ పిటిషన్ కోట్టివేతపై జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యలయం నుంచి పాద యాత్ర చేస్తూ డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.



వైయ్సర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

